NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

సోమవారం 31-3-2025





## శ్రీ షిరిడి సాయిబాబా జ్ఞాన సరస్వతి దేవాలయంలో పంచాంగ శ్రవణం



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ శిరిడి సాయిబాబా జ్ఞాన సరస్వతి దేవాలయంలో ఉగాది పర్వ దినాన్ని పురస్కరించుకొని దేవాలయంలో ఆదివారం విశ్వవసునామ సంవత్సర పంచాంగ శ్రవణాన్ని బ్రాహ్మణ సంఘం దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు కుర్మేటి రవి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది ఆయా రాశుల ఫలితాలు ధన ధాన్యం విద్యా వైద్యం ఉద్యోగం పాడి పంటలు పశు సంపద వ్యాపార ఫలితాలపై సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఇల్లందుల శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి దొడ్డి సుధాకర్, కోశాధికారి కర్నాటి జనార్ధన్,దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్‌లు సామాజిక సేవా కార్యక్రమాలలో ముందు వరసలో వుంటాయి

**వాసవి క్లబ్ 104 ఎ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మీ**

**కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ కింద వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో**

**చలివేంద్రం ప్రారంభం**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

వాసవి క్లబ్ లు ఎల్లప్పుడూ సామాజిక సేవా కార్యక్రమాలలో ముందు వరసలో వుంటాయని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 104ఎ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి అన్నారు. ఉగాది రోజున సూర్యాపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవికాలంలో వివిధ పనుల మీద పట్టణానికి వచ్చే బాటసారుల దాహాన్ని తీర్చడానికి వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాల నుండి ప్రతి నెల అమావాస్య అన్నదానం కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమం నిర్వహణకు సహకరిస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు. వాసవి క్లబ్ లు మహిళలకు కుట్టు మిషను లను పంపిణీ చేయడం, పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం, అల్పాహారం పంపిణి, వంటి సేవా కార్యక్రమాలు నిరంతరం చేస్తున్నాయని అన్నారు. చలివేంద్రం ప్రారంభం సందర్భంగా బాటసారులకు పులిహోర, మజ్జిగ పంపిణీ చేశారు. చలివేంద్రం నిర్వహణలో నల్లపాటి శ్రీధర్, శ్రీకాంత్ లు తమ సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమళ్ల కృష్ణ, క్యాబినెట్ ట్రెజరర్ వెంపటి శభరినాథ్, ఆర్ ఎస్ యామా సంతోష్, ఆర్ సి గుమ్మడవెల్లి శ్యామ్ సుందర్, తోట శ్యామ్ ప్రసాద్, సింగిరికొండ రవీందర్, రాచకొండ శ్రీనివాస్, చల్లా లక్ష్మయ్య, పబ్బతి వేణుమాధవ్, గుండా శ్రీధర్, మిర్యాల సుధాకర్, మిట్టపల్లి రమేష్, గుమ్మడవెల్లి కృష్ణ, బెలిదె అశోక్ , శ్రీరంగం రాము, మాడుగుల మణికంట తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని సన్మానించిన పట్టణ యాదవ సంఘం

**పట్టణ యాదవ సంఘం ఆధ్వర్యంలో న్యాయవాది సన్నాయిల ఉమామహేశ్వర్ ఘన సన్మానం**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండలో మద్దెలమ్మ తల్లి దేవాలయంలో సన్నాయిల ఉమామహేశ్వర్ దేవరకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గాఎన్నికైన సందర్భంగా ఆదివారం దేవరకొండ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగింది . ఈ సందర్భంగా పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు నల్లగా విజయ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో మరింత అభివృద్ధి సాధించి న్యాయవాదులకు సేవలు అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్ ,నక్క వెంకటేష్ యాదవ్ ,మాజీ సర్పంచ్ కడారి రాముల యాదవ్, నేరడుగొమ్ము మండలం యాదవ సంఘం అధ్యక్షులు గడ్డం వెంకటయ్య యాదవ్, దేవరకొండ యాదవ సంఘం అధ్యక్షులు నల్ల గాసు విజయ్ కుమార్ యాదవ్ ,నక్క వెంకటేష్ యాదవ్ ,ఎల్ఐసి నేతల వెంకటేష్ యాదవ్ నేతల వెంకటేష్ డిష్, నేతల నరసింహ, బత్తుల లింగం యాదవ్ ,గాడుదుల పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మీడియా అండ్ కమ్యూనికేషన్స్ అడ్వైజర్‌గా అల్లం నారాయణ



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖలో మరో కీలక పరిణామం.. మీడియా అండ్ కమ్యూనికేషన్స్ అడ్వైజర్‌గా ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, సీనియర్ పాత్రికేయులు అల్లం నారాయణను నియమించనున్నట్టు తెలిసింది. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ సర్కారు నిర్ణయం తీసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. అల్లం నారాయణకు కేబినెట్ ర్యాంకులో ఈ హోదాను ప్రకటించే అవకాశాలున్నాయి. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల తరపున కీలక పాత్ర పోషించిన ఆయనను సముచితంగా గౌరవించాలనే ఉద్దేశంతోనే సీఎం రేవంత్ సర్కారు భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇటీవల ప్రొఫెసర్ కోదండరాం, అందెశ్రీ, సుద్దాల అశోక్ తేజలతో పాటు అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ వీసీగా ఘంటా చక్రపాణిలను ప్రజాపాలనలో సముచితంగా గౌరవించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యమంలో, మీడియా రంగంలో విశేష సేవలందించిన అల్లం నారాయణ అనుభవాన్ని ప్రజాపాలనలో భాగస్వామ్యం చేయాలని రాష్ట్ర సర్కారు మీడియా అండ్ కమ్యూనికేషన్స్ అడ్వైజర్‌గా నియమించాలని భావిస్తున్నట్టు సమాచారం. త్వరలోనే అధికారిక ప్రకటన కూడా చేయనున్నట్టు తెలిసింది..

## ఉగాది వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి!

శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూ టీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. విశ్వావసు నామ సంవత్సరం అందరికీ సంతోషాలను అందించాలని ఆకాంక్షించారు.ప్రపంచ స్థాయిలో హైదరాబాద్‌కు గుర్తింపు తీసుకురావాలని యత్నిస్తున్నామని అన్నారు.భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉగాది పచ్చడిలా షడ్రుచుల సమ్మిళితంలా ఉంది. వ్యవసాయ రంగం అభివృద్ధికి, పేదలకు విద్య అందించేందుకు బడ్జెట్ లో ప్రాధాన్యం ఇచ్చాం. విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి, సంక్షేమం అన్నింటికి బడ్జెట్ లో నిధులు కేటాయించా మని రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నాం. తెలంగాణ రైజింగ్ అంటూ.. దేశంలో తెలంగాణ ఒక వెలుగు వెలగాలి. దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలవాలి.. ఆ మేరకు ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.దేశంలో కొత్త నగరాల నిర్మా ణం జరగాలి. అందులో భాగంగానే ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి తెలంగాణ శ్రీకారం చుట్టిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఫ్యూచర్ సిటీ ప్రజలు నివసించే నగరమేకాదు.. పెట్టుబడుల నగరంగా అభివృద్ధి చెందుతుందని, లక్షలాది మందికి ఉపాధి కల్పించేలా ఫ్యూచర్ సిటీ నిర్మాణం ఉంటుందని రేవంత్ రెడ్డి చెప్పారు.దేశంలోనే ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ ను తీసుకొచ్చి పేదలకు ఆకలి దూరం చేసేందుకు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇప్పుడు పేదలకు సన్న బియ్యం అందించే పథకానికి ఉగాది రోజున శ్రీకారం చుడుతున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి చేసిన రాష్ట్రాల్లో తెలంగాణ ముందు భాగం లో నిలిచింది. రైతులు పండించిన సన్న ధాన్యాన్ని పేదలకు అందించబోతు న్నాం. ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలన్నది మా ప్రభుత్వ విధానం అని రేవంత్ అన్నారు. ఇది రాజకీయాలు చేసే సందర్భం కాదు. ఇది అభివృద్ధి చేసే సందర్భం. మా ఆలోచనలో, సంకల్పం లో స్పష్టత ఉంది. తెలంగా ణ రైజింగ్ -2050 ప్రణాళిక తో దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలబడెతామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



## వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో పంచాంగం ఆవిష్కరణ

**వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ ఆర్యవైశ్యుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలి**





దేవరకొండ నీలగిరి వార్త

తెలుగు నూతన సంవత్సర ఉగాది శ్రీ విశ్వవసు నామ సంవత్సర పంచాంగం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ఆవరణలో ఆదివారం మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ ఆవిష్కరించిన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య అభివృద్ధి కోసం వాసవి క్లబ్ వాసవి వనితా క్లబ్ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు ఉగాది అంటే షడ్రుచులతో మిళితమై కొత్త ఆలోచన విధానాలకు నాంది పలుకుతుందని తెలిపారు. ప్రతి మనిషి జీవితంలో సుబారంబాలు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ 104 %ూ ూజ% లు లకుమారపు మల్లయ్య సుకన్య, బెల్లిదే మాధవి రవీందర్,గోవిందు కొండయ్య శైలజ డిస్టిక్ చైర్మన్ అర్థం రమేష్ డిస్టిక్ సెక్రెటరీ నీలా సంజీవ కుమార్ ఆర్ఇసి ఆలంపల్లి పద్మ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చేదళ్ళ వెంకటేశ్వర్లు వాసవి కళ్యాణమండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు ఆర్యవైశ్య సంఘంతోపాటు వాసవి క్లబ్ దేవరకొండ అధ్యక్షులు సముద్రాల సహదేవ్ కార్యదర్శి గార్లపాటి శ్రీనివాసులు కోశాధికారి ఇదుకుల పుల్లయ వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు గుమ్మడవెల్లి మహాలక్ష్మ కార్యదర్శి వీరమల్ల భాగ్యమ్మ కోశాధికారి శిలా చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే వాళ్ళను చంపడమా..రేపు వాళ్లే లేకపోతే... ?

**అభివృద్ధికి అడ్డు అయితే చర్చలకు పిలవచ్చు కదా..**

**మేధావుల మనసుల్లో చెలరేగుతున్న ప్రశ్న...**

కూకట్ పల్లి మార్చి 30 నీలగిరి వార్త అవును..గుండెల నిండా బాధే. అలుగైపారే దుఃఖమే.తూర్పు నుంచి వీస్తున్న ప్రచండగాలులు నెత్తుటి వాసనను మోసుకొస్తున్నాయి.కమురు వాసనతో కళ్లు ఎరుపెక్కుతున్నాయి.పచ్చని అడవీ ఎరుపెక్కుతోంది. పక్షుల కిలకిలారాగాల అడవిలో తుపాకీ మోతలతో పక్షులను, ప్రకృతిని ప్రేమించే మనుషులను తరుముతున్న దుర్మార్గం. మానవీయతను చీల్చి చెండాడుతున్న అమానుషం.మనిషి కోసం, కొత్త మానవీయ ప్రపంచం కోసం మరణాన్ని నీడలా మోస్తున్న వాళ్లు.యుద్ధంలో నిర్జీవంగా మారుతుంటే ప్రగతిశీల శక్తులు స్పందించవేం? నోరెత్తి మాట్లాడవేం?విముక్తి, విప్లవ , ప్రతిఘటన ఉద్యమాల ప్రతిబింబం అభివృద్ధికి వాళ్లే అడ్డు అయితే చర్చలకు పిలవచ్చు కదా వాళ్లేం పరాయి దేశం వాళ్లు కాదు కదా శత్రు దేశాన్ని సైతం ప్రేమించి చర్చలతో సమస్యలు పరిష్కరించుకుంటున్న మనం ఆ దిశగా ఎందుకు అడుగులేయలేకపోతున్నాము.తెలుగు నేల నిస్సారంగా మారుతుంటే భవిష్యత్ ఆందోళనగా, చీకటిగా కళ్ల ముందు లీలగా కదలాడుతోంది.ఇటీవల నెక్సస్ అనే జర్నల్ లో మానవీయత చచ్చిపోనుంది.రాబోయే కాలం పరీక్షకాలం అని ప్రచురించింది.విషమకాలం..సామాన్యులకు విద్రోహకాలం అని ఆ జర్నల్ లో ప్రచురితమైన ఆర్టికల్ సారాంశం. నిజంగా ఇవాళ దేశంలో అట్లాంటి పరిస్థితులు ముందుగా మొదలైనట్లేనని ఎరుకజేస్తుంది. అసలు ఎట్లాంటి నేల



ఇది..దేశంలో ప్రజాస్వామ్య, విప్లవ, సామాజిక శక్తులకు నీడనిచ్చిన నేల. సాకిన నేల..కల సాకారం కోసం నిత్యం యుద్ధం చేస్తున్న మనుషులను కడుపున దాచిన నేల. ఓ లక్ష్యం కోసం మావోయిస్టులు, ఆదివాసీలను నిస్సందేహంగా చంపేస్తుంటే ఇదే నేల నాకేం అన్నట్లుగానే మౌనం వహిస్తుంది..ఎందుకు..?సిద్ధాంత సూత్రీకరణలో ఆ సిద్ధాంతం పని చేయదని విభేదించడమంటే..మరణహోమంపై మౌనం వహించడమేనా? కత్తులు దూస్తున్న చోట..తుపాకీలు గర్జిస్తున్న చోట శాంతి స్థాపన కోసం కూడా నోరెత్తకపోవడం ముమ్మాటికీ మానవతను నిలువునా సమాధి చేయడమే.మానవీయత గురించి మాట్లాడమంటే హృదయం తడిగా మారడం. మనిషితనాన్ని పిచ్చిగా ప్రేమించడం. కానీ, ఏం జరుగుతోంది.ఎదో జరుగుతోంది. ఏదో జరగబోతోంది. అయినా జనం నష్టమో, కష్టమో ఇంటి గడప తొక్కేవరకు స్పందించని దశకు చేరుకున్నారు. మానవీయతను కాంక్షిస్తున్న మనుషుల మీద అంతిమ యుద్ధం ఓ చోట..మానవీయతను దాటేసి అమానవీయ దశకు చేరుకుంటున్న అంతిమ దశ మరోవైపు..ఇలాంటి స్థితిలో మానవ సమాజం ఉన్నది. మనవీయతను చాడటం అంటే కేవలం మన పరిసరాల్లో జరిగిన వాటిపై స్పందించడమే కాదు..మన దృష్టికి వస్తోన్న అంశాలపై గళమెత్తడం..కలాన్ని ఝులింపిచడం. కానీ, సిద్ధాంత సూత్రీకరణలో ఓ సిద్ధాంతాన్ని విబేధించి, మరణహోమాన్ని మౌనంగా ఆహ్వానించడం ఏ మానవీయత? ఛత్తీస్ ఘడ్ ఎక్కడో లేదు..తెలంగాణ నేలతో పాలుపంచుకున్న నేల. అట్లాంటి నేలపై మనుషులు.. మావోయిస్టులను ఎన్ కౌంటర్ల పేరిట చంపేస్తుంటే మాట్లాడకపోవడం ఎవరి ప్రయోజనాల కోసం? ఇట్లాంటి పరిస్థితిలో మావోయిస్టు పార్టీ చాలా స్పష్టమైన ప్రకటన చేసి ఉన్నది..శాంతి చర్చలు జరపండి అని. అయినా ఎందుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేయడం లేదు.? నేటి శాంతి చర్చలు ఫలించకపోతే మావోయిస్టు పార్టీ సెట్ అయ్యే పరిస్థితి ఉంది. అదే జరిగితే కేంద్రం కాంక్షిస్తున్న సామ్రాజ్యవాద , వ్యాపార ఆకాంక్షలు మళ్లీ మొదటికి వస్తాయి. అందుకే ఈ తిరస్కరణ.

కానీ, ఈ పరిస్థితి వస్తే దేశం తీవ్రంగా నష్టపోతుంది. అన్ని విధాలా పోరాటాన్ని అణచివేశామ్..మీరో లెక్క అనే అహంకారం పెరిగిపోతుంది.. పాలకుల ఆగడాలకు లెక్క ఉండదు..ఈ నేల పొత్తిళ్ళల్లో దాగివున్న ఖనిజ సంపద విదేశాలకు ఎంచక్కా తాకట్టు పెట్టేస్తారు.మన కాళ్ల కింద నేలను కాజేస్తారు.అక్కడి దాకా వచ్చాక రేపు మీ కోసం, మా కోసం, మనకోసం మాట్లాడటానికి మనుషులు, మావోయిస్టులు ఎవరూ ఉండరేమో..ప్రగతిశీల మేధావులు కాదు...ఇప్పుడు ఆలోచించుకోవాల్సింది ప్రజలే. ఇవాళ్టి ఈ స్వేచ్ఛ వెనక వాళ్ల త్యాగం ఉన్నది..పోరాటం ఉన్నది.. రేపు వాళ్లే లేకపోతే ? గుండె నిండా బాధే..అలుగైపారే దుఃఖమే.అని మేధావులు అభిప్రాయపడుతున్నారు.

## ఫకీర్ షా వలి జాతరలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**. ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి**

**. ఉగాది రోజు కులమత బేధాలు లేకుండా ప్రశాంతంగా సాగుతున్న జాతర**

**.గుట్టపై ఉన్న దర్గాలో ఘనంగా జరుపుతున్న ఉత్సవాలు**





ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో పకీర్ షా ఉత్సవాలకు మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో హాజరైన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అనంతరం ఇంద్ర సేనా రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రం నుండి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి దామెర గుట్టమీద ఫకీర్ షావలి జాతర చాలా ఏళ్ల నుండి ఉగాది రోజున కులమతాలకు అతీతంగా అందరూ ప్రజలు జాతరలో పాల్గొనడం జరుగుతుంది ఈ జాతర లో ప్రతి ఒక్కరూ గుట్ట మీదికి ఎక్కి వారి యొక్క కోరికలు కోరుకోవడం జరుగుతుంది అలా కోరిన కోరికలు తీరుతాయని ప్రజల నమ్మకం మరియు జాతర లో ఎలాంటి అపసృతులు జరగకుండా ఎల్కతుర్తి పోలీస్ యంత్రాంగం ప్రత్యేకంగా బందోబస్తు నిర్వహించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సుకినే సంతాజి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ (బక్కి) మాజీ యూత్ అధ్యక్షుడు అంబాల స్వామి రమేష్ బాబు, కడారి రాజేందర్ రాజేశ్వరరావు మద్దె లక్ష్మణ్ రమేష్ అనిల్ పంజాబ్ అభిలాష్ శ్రీకాంత్ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి సంఘ భవనంలో అధ్యక్షులు విద్య రవికుమార్ నేత ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో వైదిక పురోహితులు అన్న దయానందం నేత , వీటూరి హనుమాన్లు ఆధ్వర్యంలో యజ్ఞం తదనంతరం పచ్చడి వితరణ ఏర్పాట్లు జరిగినవి.

ఇట్టి యజ్ఞంలో గూడ రామకృష్ణ నేత దంపతులు మరియు చింతల్ వారు శంకర్ నేత కుటుంబ సభ్యులు పట్టణ పద్మశాలి ప్రధాన కార్యదర్శి పద్మ కాశీరాం నేత, కె.వి. చందు నేత, గుజ్జరి లక్ష్మీనారాయణ నేత, పద్మ బాల కిషన్ నేత ఉపాధ్యక్షులు షేర్ల సోమేశ్వర్ నేత, నాగుల నర్సింలు నేత, కార్యదర్శులు తాటిచెట్టు శ్రీనివాస్ నేత, బిల్ల శ్రీనివాస్ నేత, కొంక ఆంజనేయులు నేత, సంఘ సభ్యులు నామ శ్రీకాంత్ నేత, నాగుల యాదగిరి నేత, గోషిక బాలకిషన్ నేత, సామల వెంకటేశం నేత, చిలువరి రాజశేఖర్ నేత, చేన్న శ్రీనివాస్ నేత, దిడ్డి అంజయ్య నేత పాండి పెద్ద మనుషులు షేర్ల ప్రభలు నేత, ఘోషిక హనుమంతు నేత, చిలివరీ ఆగమయ్య నేత, షేర్ల రాజు నేత షేర్ల నాందేవ్ నేత సంఘ సభ్యులు షేర్ల దత్తు తదితరులు పాల్గొనడం జరిగినది.

# రాజన్న ఆలయ అర్చక స్వాములకు రాష్ట్ర ప్రభుత్వంచే ఉగాది పురస్కారాలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం లోని పలు ఆలయాల అర్చక స్వాములకు పండిత సన్మానం చేసి ఉగాది పురస్కారాలు అందజేశారు. ఈ నేపథ్యంలో రాజన్న ఆలయంలో ఉప ప్రధాన అర్చక కటుకురి వెంకన్న మరియు వేద పారాయణ దారు జగన్మోహన్ ఉపాధ్యాయ లకు దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శ్రీమతి శైలజ రామయ్యర్ ఐఏఎస్ మరియు దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ శాలువతో సత్కరించి సన్మానించారు.

# సాయిగాయత్రి పాఠశాలలో ఘనంగా జరిగిన 4వ వార్షికోత్సవ వేడుకలు

**"నృత్యాలతో అలరించిన విద్యార్థులు"**

**విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే సాయిగాయత్రి లక్ష్యం**

**పాఠశాల చైర్మన్ అర్వపల్లి ఉషారాణి**

**పిల్లలకువిలువలతో కూడిన విజయం అందించాలి ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్**

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:మార్చి 30

మునగాల:మండలకేంద్రంలోని స్థానికసాయిగాయత్రివిద్యాలయలో పాఠశాల నాలుగో వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈవార్షికోత్సవంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులచే సుమారుగా 22 పాటలకు నృత్యాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులను మరియు యాజమాన్యాన్ని ఉపాధ్యాయులను ముఖ్య అతిథి మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు,అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు వార్షికోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని మండలంలోని విద్యార్థిని విద్యార్థులకు మంచి భవిష్యత్తును కల్పించాలని విలువలతో కూడిన విజయం అందించాలని ఆయనకోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ అర్వపల్లి శంకర్, మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు విద్యార్థిని విద్యార్థులకు విద్యతోపాటు ఎన్నో విషయాలు నేర్పుతూ ప్రతి సంవత్సరం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తూ విద్యార్థిని విద్యార్థులను చారిత్రక ప్రదేశాలకు తీసుకువెళ్లి వారికి అవగాహన కల్పిస్తూ ప్రతి శనివారం నో బ్యాగ్ డే నిర్వహిస్తూ అనేక విషయాలు నేర్పుతున్నామని భవిష్యత్తులో మరింత అంకితభావంతో శ్రద్ధతో మండలంలో ఉన్న విద్యార్థిని విద్యార్థుల ను భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది క్రమశిక్షణ కలిగిన సైనికుల తయారు చేస్తామని విద్యతోపాటు విలువలను కూడా నేర్పుతామని మట్టిలో మాణిక్యాలను వెలికి చేస్తామని తల్లిదండ్రులు తమ ఉపయోగించిన నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తామని విద్యాబోధనలో సరికొత్త పద్ధతులను అవలంబించి అందరికీ కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తూ బడ్జెట్ స్థాయిలో అందరికి అందుబాటులో ఫీజులు ఉండేలా పాఠశాల నిర్వహిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను ఆయన అభినందించారు వార్షికోత్సవాలను వీక్షించడానికి వచ్చిన ప్రేక్షకులకు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రుల కు శ్రేయోభిలాషులకు మిత్రులకు పుర ప్రముఖులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు,ఈకార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ శ్రీమతి ఉషారాణి ,ఏవో ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ ప్రధాన అర్చకులు చంద్రగిరి శరత్ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

దక్షణకాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలోని ఓపెన్ స్లాబ్ లో ఆలయ ప్రధాన అర్చకులు చంద్రగిరి శరత్ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం ముఖ్యఅతిథిగా హాజరైన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఈ సంవత్సరం జరగబోయే తిథి వార నక్షత్ర రాశి ఫలాలను వివరించిన అర్చకులు తదనంతరం ఆలయ అర్చకులకు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ పూజారులు వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఆలయ అధకారులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు అలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాంగం శ్రవణం మరియు ఉగాది పురస్కారాలు







నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మరియు పార్టీ నాయకులను కార్యకర్తలను సత్కరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బిజెపి పార్టీ ఆఫీసులో ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో పంచాంగం శ్రవణం మరియు ఉగాది పురస్కా రాలు మహిళా మణులకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ను ఘనంగా సత్కరించడం జరిగింది మరియు పార్టీ సీనియర్ నాయకులను కార్యకర్తలను సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు డాక్టర్ రాపల్లి శ్రీధర్ వేములవాడ పట్టణ ప్రజలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ తీపి చేదుల కలయిక షడ్రుచుల గుర్తుగా ఉగాది వేడుకలు జరుపుకోవడం జరిగిందని తెలియజేశారు ప్రతాప రామకృష్ణ శుభాకాంక్షలు ఉగాది ప్రకృతిలో మార్పుతో కూడుకున్న నూతన సంవత్సరం వేములవాడ ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని అందరూ సుభిక్షంగా ఉండాలని పంటలు వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకున్నారు అనంతరం మోదీ మన్ కి బాత్ కార్యక్రమం లోపార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో రేగుల మల్లికార్జున్ రాజకుమార్ శ్రీకాంత్ సంటీ మహేష్ హన్మండ్లు గుడిసె మనోజ్ బోనాల శివ శేఖర్ బండ మల్లేశం వైభవ్ బాలరాజు డాక్టర్ రవీందర్ ఆర్ఎంపి వెంకన్న మల్లేశం యాదవ్ ఖడ్గం శ్రీనివాస్ అన్నం నరసయ్య చిక్కుడు మల్లేశం లక్ష్మీరాజం మరియు కార్యకర్తలు నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లబ్ధిదారులకి సన్న బియ్యం పంపిణీ చేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

**ఎన్నికలకు ముందు మాటిచ్చాం అమలు చేస్తున్నాం....**





నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :మార్చ్ 30:

రామగుండం కార్పొరేషన్ పరిధి 43వ డివిజన్ లో ప్రభుత్వం అమలు చేసిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్న బియాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కొత్త పథకాన్ని ఏర్పాటు చేసి మూడు కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇదే క్రమంలో రామగుండం కార్పొరేషన్ లో గతంలో ఉన్న 89 వేల కింటాళ్ల సన్న బియ్యం పంపిణీతో పాటు మరో పదివేల కొత్త రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించడంతో పాటు కొత్త రేషన్ కార్డులను ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో రామగుండం ఎమ్మార్వో కుమార స్వామి, ఎమ్మెల్యే సతీమణి మనాలి రాజ్ ఠాకూర్,అధికారులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు

**. మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్**

**.నూతనంగా తీసుకున్న కార్ కీ అన్ చేసిన మంత్రి పొన్నం**

**.అంతరం డ్రైవ్ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొన్నం అనూప్**





ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ మరియు ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొన్నం అనూప్ ని కరీంనగర్ లోని పొన్నం కాంప్లెక్స్ లో వారి ఇంటి వద్ద ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వీరికి మంత్రిగారు స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు మరియు మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ఉగాది పండుగ సందర్భంగా కొత్త కారు కొనుగోలు చేయగా దాన్ని మంత్రి తో కీ ఆన్ చేయించి అనంతరం కారును పొన్నం అనూప్ గారు పొన్నం కాంప్లెక్స్ నుండి గీత భవన్ వరకు అక్కడనుండి ఇందిరా భవన్ వరకు డ్రైవింగ్ చేశారు వీరితోపాటు యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య కుమార్ యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మండల సుమన్ గౌడ్ ఎన్ ఎస్ యుఐ హనుమకొండ జిల్లా నాయకులు ఎర్రోళ్ల వంశీ పాల్గొన్నారు.

# బీసీ గర్జన పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో వేములవాడలో బీసీ గర్జన పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దేశవ్యాప్తంగా బీసీలను ఘనన నిర్వహించాలని డిమాండ్ ఏప్రిల్ 2వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ బీసీల పోరు గర్జన పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు బీసీ సంఘాలు పోస్టర్ ఆవిష్కరించారు దేశవ్యాప్తంగా బీసీ గణన రాష్ట్రాలలో నిర్వహించాలని తెలిపారు కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధ్యక్షులు సభ్యులు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు సంద్రగిరి శ్రీనివాస్ నాగం కుమార్ చిలుక రమేష్ పుల్కం రాజు బీసీ సంఘాలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేదాంత భజన మందిరంలో ఉగాది పూజలు

**పాల్గొన్న టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

ప్రజలందరు నూతన తెలుగు సంవత్సరం విశ్వావసు నామ సంవత్సరంలో సుఖ సంతోషాలతో , ఆరోగ్యంగా జీవించాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట నియోజక వర్గం ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది పర్వదినం సందర్భంగా స్థానిక బొడ్రాయి బజార్ లోని వేదాంత భజన మందిరం నందు జరిగిన ఉగాది ప్రత్యేక పూజ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ రాచర్ల వెంకటేశ్వర రావు మరియు కమిటీ సభ్యులు పటేల్ రమేష్ రెడ్డికి ఘనస్వాగతం పలికారు. శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు ధరూరి సింగరాచార్యులు పూజలు నిర్వహించారు. ఉగాది పచ్చడి అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, పార్టీ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, వెలుగు వెంకన్న, జ్యోతి కరుణాకర్, ఫారూక్, నేరేళ్ల మధు, వల్దాసు దేవేందర్, తండు వెంకన్న, ఆలయ కోశాధికారి సోమ అశోక్, కార్యదర్శి నకరికంటి నాగరాజు, శీలా శంకర్, సోమ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ



వర్ధన్నపేట నీలగిరి వార్త.

యావత్ తెలంగాణ రాష్ట్ర ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలి యజే సిన వర్ధన్నపేట నియో జకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగ రాజు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులను అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని, ముఖ్యంగా పలు రంగంలో ప్రతిభ చాటిన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని, ప్రభుత్వం కలిపిస్తున్న అవకాశాలను అన్ని వర్గాల ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరారు. మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సెక్యులర్ పార్టీ అన్నారు. గంగా జమున తెహజీబ్ మన సంస్కృతిలో ఒక భాగం అన్నారు. పండుగలు ఏమైనా అందరం కలిసికట్టుగా చేసుకుంటేనే బాగుంటుందన్నారు. 30 రోజుల పాటు ఉపవాస దీక్షను చేస్తున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి అనే నానుడిని అందరూ అలవర్చుకుంటే బాగుంటుందని ఆకాంక్షిస్తూ మరొకసారి ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.

# శ్రీ భద్రకాళి దేవస్థానంలో ప్రారంభమైన వసంత నవరాత్రి మహోత్సవం

### హాజరైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ.





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళి దేవస్థానంలో వసంత నవరాత్ర మహోత్సవములు వరం గల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారం భించారు. ఉదయం 4:00 కి అమ్మవారికి పూర్ణాభిషేకం నిర్వహించిన తదుపరి లక్ష ఎర్ర గులాబీ లతో లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీ రాజేందర్ రెడ్డికి ఆలయ ఈవో శ్రీమతి శేషు భారతి ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలి కారు. ఆయన వెంట వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కెఆర్ నాగరాజు , కార్పొరేటర్ శ్రీ విజయలక్ష్మి సురేం దర్ తదితరులు ఉన్నారు. అనంతరం ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అమ్మవారిని దర్శించుకున్నారు. ఈరోజు ఉగాది సందర్భంగా కొత్త సంవత్సరంలో భక్తులు అనేకమంది అమ్మవారి దర్శనానికి పోటెత్తారు సాయంకాలం అయినవోలు రాధాకృష్ణ శర్మ చే పంచాంగ శ్రవణం నిర్వహించబడింది.

# ముస్లిం సహోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మేయర్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ముస్లిం సహోదరులకు గ్రేటర్ వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఉపవాస దీక్షల ద్వారా పరిఢవిల్లిన క్రమశిక్షణ, సహోదరత్వం, దాతృత్వం, దైవభక్తి, ఆధ్యాత్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ మాసమని,'ఈద్ ఉల్ ఫితర్' పర్వదిన వేడుకలను కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో కలిసి సంతోషంగా జరుపుకోవాలని మేయర్ కోరుకున్నారు. మహా నగర ప్రజలందరు సుభీక్షం గా సంపూర్ణ ఆరోగ్యం తో కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లాహ్ ఆశీర్వాదాలు అందాలని మేయర్ ప్రార్థించారు.

# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు



హనుమకొండ నీలగిరి వార్త.

రంజాన్ పండుగ సందర్భంగా హనుమకొండ జిల్లా ముస్లీం సోదర సోదరీ మనులకు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య రంజాన్ పర్వదిన శు భాకాంక్షలు తెలిపారు. సోమవారం రంజాన్ పం డుగను పురస్కరించుకొని ముస్లీం సహో దరులం దరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సా హాలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని రంజాన్ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలను నింపాలని కలెక్టర్ అభిలాషించారు. నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి ముస్లీం సహోదరులందరూ నిష్టతో తమ ఆరాధ్య దైవాన్ని ఆరాదీస్తు ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని ఇది వారి ఉపవాస దీక్షలకు ప్రతీకగా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల నీలగిరి వార్త.

ఆదివారం గీసుగొండ మండల కేంద్రంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పరకాల శాసన సభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపిం చారు.ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరారు.ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఆచరించే కఠోర ఉపవాసం, దైవ ప్రార్థనలు ఆధ్మాత్మికతను, జీవిత పరమార్థాన్ని తెలియ జేస్తూ, క్రమశిక్షణను పెంపొందిస్తాయ న్నారు.రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మన షులంతా సోదర భావంతో ఉండాలన్నారు.రాష్ట్ర ప్రజలు పరకాల నియోజకవర్గ ప్రజలపై అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.ముస్లిం సోదరులకు ఉపవాసాలు ప్రార్థనలు ఇస్లామతంలో చాలా ముఖ్యమైనవని తెలిపారు. ముస్లిం మైనారిటీలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉ ంటుందని తెలిపారు. మతసామరస్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ముస్లిం సోదర సోదరీమణులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైభవంగా ఉగాది పర్వదిన వేడుకలు



హనుమకొండ నీలగిరి వార్త.

శ్రీ విశ్వావసు నామ సంవత్సర (2025 - 2026) తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నందు ఉగాది పండగ ను ఘనంగా నిర్వహించారు. పండితులు జగన్ అయ్యగారు పంచాంగ శ్రవణ%శీ% చేశారు. ఉగాది వేడుక, పంచాగ శ్రవణం, వేద పండితుల ఆశీర్వచనం, షడ్రుచుల ఉగాది పచ్చడిసేవనం, భక్షాలు, ప్రసాదాల వితరణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అనంతరం విశిష్ట సేవలందించిన వాళ్ళని ఉగాది పురస్కారాలతో సత్కరించారు. శాలువా కప్పి, పూల మొక్క, మెమంటో అందింది శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

# ఎంపీ వద్దిరాజు రంజాన్ శుభాకాంక్షలు



ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో మార్చి 30

రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.నెల రోజుల పాటు నిష్ఠతో ఉపవాస దీక్షలు చేసి రంజాన్ (రమదాన్) పర్వదినాన్ని జరుపుకుంటున్న తెలంగాణలోని ముస్లిం సమాజానికి దేశవిదేశాలలో నివసిస్తున్న,స్థిరపడిన మన రాష్ట్రానికి చెందిన ముస్లిం సోదరసోదరీమణులకు ఎంపీ రవిచంద్ర శుభాకాంక్షలు చెప్పారు.రంజాన్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలు నెల రోజుల తమ ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే అతి ముఖ్యమైన పండుగ అని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు.క్రమశిక్షణ,ప్రేమ,దయ,కరుణ, శాంతి,సహనం, సౌభ్రాతృత్వాన్ని ఇస్లాం బోధిస్తున్నదని,ఇవి నాడు,నేడు, ఏనాటికైనా అనుసరణీయం, ఆచరణీయం అని ఎంపీ వద్దిరాజు వివరించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో అన్ని ధర్మాలను సమదృష్టితో గౌరవించారని చెప్పారు. ముస్లింల భద్రత, సంక్షేమానికి ఎంతగానో ప్రాధాన్యతనిచ్చారని, బీఆర్ఎస్ సీనియర్ నేత మహమూద్ అలీని హోం శాఖతో ఉప ముఖ్యమంత్రిని చేశారన్నారు.అలాగే,మైనారిటీలను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు గాను గురుకులాలను పెద్ద సంఖ్యలో ప్రారంభించారని, విదేశాలలో ఉన్నత కోర్సులు అభ్యసించాలనుకునే యువతకు 20 లక్షల చొప్పున ఉచితంగా అందించడం జరిగిందన్నారు.పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు 1,000,16 రూపాయలు ఉచితంగా అందించారని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.కేసీఆర్ సుపరిపాలనలో రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ దావతులతో పాటు చీరలు, దుస్తులు, నిత్యావసర సరుకులను బహుమతిగా ఇవ్వడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.ఈ పర్వదినాన్ని కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య భక్తిప్రపత్తులతో ఘనంగా జరుపుకోవలసిందిగా ముస్లిం సమాజాన్ని ఎంపీ వద్దిరాజు కోరారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు: డాక్టర్ సత్య శారద

### అందరూ సుఖ, సంతోషాలతో జీవించాలని ఆకాంక్ష.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఎంతో నిష్ఠతో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు జరుపుకొనే పవిత్ర పండుగ రంజాన్ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుభాకాంక్షలు తెలిపారు.అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సుఖ, సంతోషాలు, సకల శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని ఆమె పేర్కొన్నారు. నెల రోజుల పాటు కఠోర దీక్షతో నిష్ఠగా అల్లాను ఆరాధిస్తూ అత్యంత క్రమ శిక్షణతో కూడిన ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని గుర్తు చేశారు. అల్లా కరుణ, దయ, కృపతో ముస్లిం సోదర, సోదరీమణులు రక్షణ పొందాలని, కుటుంబ సభ్యులతో పాటు ఆనందాల నడుమ రంజాన్ పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ అందరూ సోదరభావంతో మెలగాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆదివారం కలెక్టర్ ఓ ప్రకటన విడుదల చేశారు.

# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

### ఎంపీ రవిచంద్ర




రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.నెల రోజుల పాటు నిష్ఠతో ఉపవాస దీక్షలు చేసి రంజాన్ రంజాన్ పర్వదినాన్ని జరుపుకుంటున్న తెలంగాణలోని ముస్లిం సమాజానికి దేశవిదేశాలలో నివసిస్తున్న,స్థిరపడిన మన రాష్ట్రానికి చెందిన ముస్లిం సోదరసోదరీమణులకు ఎంపీ రవిచంద్ర శుభాకాంక్షలు చెప్పారు.రంజాన్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలు నెల రోజుల తమ ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే అతి ముఖ్యమైన పండుగ అని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు క్రమశిక్షణ,ప్రేమ,దయ,కరుణ, శాంతి,సహనం, సౌభ్రాతృత్వాన్ని ఇస్లాం బోధిస్తున్నదని,ఇవి నాడు,నేడు, ఏనాటికైనా అనుసరణీయం, ఆచరణీయం అని ఎంపీ వద్దిరాజు వివరించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో అన్ని ధర్మాలను సమదృష్టితో గౌరవించారని చెప్పారు. ముస్లింల భద్రత, సంక్షేమానికి ఎంతగానో ప్రాధాన్యతనిచ్చారని, బీఆర్ఎస్ సీనియర్ నేత మహమూద్ అలీని హోం శాఖతో ఉప ముఖ్యమంత్రిని చేశారన్నారు.అలాగే,మైనారిటీలను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు గాను గురుకులాలను పెద్ద సంఖ్యలో ప్రారంభించారని, విదేశాలలో ఉన్నత కోర్సులు అభ్యసించాలనుకునే యువతకు 20 లక్షల చొప్పున ఉచితంగా అందించడం జరిగిందన్నారు.పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు 1,000,16 రూపాయలు ఉచితంగా అందించారని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.కేసీఆర్ సుపరిపాలనలో రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ దావతులతో పాటు చీరలు, దుస్తులు, నిత్యావసర సరుకులను బహుమతిగా ఇవ్వడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.ఈ పర్వదినాన్ని కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య భక్తిప్రపత్తులతో ఘనంగా జరుపుకోవలసిందిగా ముస్లిం సమాజాన్ని ఎంపీ వద్దిరాజు కోరారు.

# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

### వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఈద్-ఉల్-ఫితర్ (పవిత్ర రంజాన్) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శుభాకాంక్షలు వరకు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ గొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగల్లో ఒకటి రంజాన్ అని కొనియాడారు. చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్నిరూపుమాపే గొప్పపండుగల్లో ఒకటి రంజాన్ అని అన్నారు. చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్నిరూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని వెల్లడించారు. ఈ పవిత్ర మాసం దీక్షలు, ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని తెలియజేసారు.గంగా జమున తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని అన్నారు. లౌ కికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిం దని పేర్కొ న్నారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షం గా ఉండాలని ప్రా ర్థించారు .ఈ పండుగ మానవాళి కి ఇచ్చే సందేశ మని పేర్కొన్నారు. కుల మతాలకతీ తంగా ఒకరి పండు గలను సోదర భావంతో కలిసి మెలిసి జరుపుకునే సంస్కృతి మనదని అన్నారు. ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు సఫలం కావాలని, అల్లా దీవెనలతో ప్రజలకు సకల శుభాలు కలగాలని ఎంపీ డా. కడియం కావ్య ఆకాంక్షించారు. మరో సారి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ముస్లిం సోదర సోదరిమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఉగాది సందర్భంగా ముత్యాలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రావులపల్లి



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

జగదీష్ కాలనీ, లంబాడి కాలనీ మధ్య గల ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ఉగాది సందర్భంగా జరుగుతున్న జాతరలో పాల్గొని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు..

ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానం పలికారు

ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్



కుమార్ మండల నాయకులు అయినాల రామకృష్ణ, కొలిపాక శివ, ఆలయ కమిటీ సభ్యులు గోసుల వెంకట శ్రీనివాస్,గొల్ల గణేష్ భాసిపోయిన నాగరాజు,గొల్ల అశోక్, రామకృష్ణ,జాగు సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

# రంగశాయిపేట రామాలయంలో పంచాంగ శ్రవణం



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42వ డివిజన్ రం గశాయిపేటలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉ గాది పండుగ సందర్భంగా ఆదివారం సాయంత్రం గ్రామ పురోహితులు శ్రీ వెలిదె భార్గవ శర్మ పంచాంగ శ్రవణం విని పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీధరాచారి, స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శివనగర్ : నగరంలోని అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని శివనగర్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సంఘం భవనములో పంచాంగ శ్రవణం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచాల కృష్ణమూర్తి, సుధాకర్, రవీందర్, శ్రీధర్, నాగబండి శ్రీనివాస్ గుప్తా, శ్రీమన్నారాయణ, శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు శివానగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి రంజాన్ శుభాకాంక్షలు



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో మార్చి 30 :

రంజాన్ పండుగను సోమ వారం జరుపుకోనున్న సం దర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రంలోని ముస్లింలందరికీ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొం గులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులు ఎంతో నిష్ఠతో ఉపవాసాలు ఉండి.. ఆకలిదప్పుల విలువ తెలుసు కొని పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నారు. సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సం కల్పంతో పిల్లలు, యువతకు దిశా నిర్దేశం చేసిన మాసం ఇదని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త (స) ఆదేశానుసారం.. అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం, వస్త్రాలు, నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్ర దాయం ఎంతో గొప్పదని మంత్రి పొంగులేటి అభివర్ణించారు. ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనల నడుమ రంజాన్ పండుగను సంబురంగా జరుపుకోవాలని, ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలతో ఆనందం వెల్లివిరియాలని మంత్రి పొంగులేటి ఆకాంక్షించారు.

# పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొన్న కొండేటి శ్రీధర్







వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యాలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ గారి ఆధ్వర్యంలో ప్రముఖ జ్యోతిష్య పండితులు శ్రీ సుమన్ శర్మ గారు నిర్వహించిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసన సభ్యులు,బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు , రాష్ట్రా కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాంబాబు ,జిల్లా ప్రధాన కార్యదర్శులు మళ్ళాడి తిరుపతి రెడ్డి ,బాకం హరిశంకర్ గారు,ఉపాధ్యక్షులు కార్యదర్శులు,మండల డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ రాష్ట్ర ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.

ముస్లింలకు ఎంతో పవి త్రమైన రంజాన్ (ఈద్-ఉ ల్-ఫితర్) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరిమణులకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలి పారు.మానవ సేవ చేయాలనే సందేశాన్ని రం జాన్ పండుగ సమస్త మానవాళికి అందిస్తుందని తెలిపారు. రంజాన్ మా సంలో ముస్లింలు ఆచరించే కఠోర ఉ పవాసం, దైవ ప్రార్థనలు ఆధ్మాత్మికతను, క్రమశిక్షణను పెంపొందిస్తాయని అన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిస్తోందన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను సంతోషంగా జరుపు కోవాలని, అల్లా దీవెనలు పొందాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకాంక్షించారు.